**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.14-05-2018.**

# నకిలీ డాక్యుమెంట్లతో కోట్ల విలువైన స్థలాన్ని సొంతం చేసుకునేందుకు ప్రయత్నించిన సూత్రదారులు, పాత్రదారులు అరెస్ట్

నకిలీ దస్తావేజులు సృష్టించి వాటి ద్వారా సుమారు కోట్ల విలువైన 366 గజాల స్థలాన్ని విక్రయించేందుకు ప్రయత్నించిన ఐదుగురు నిందితులను ది. 14.05.2018న పటమట పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి నకిలీ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :**

1) విజయవాడ, మధురానగర్‌కు చెందిన కూకటి జోసఫ్ స్టాన్లీ(38)
2) విజయవాడ, అజిత్ సింగ్ నగర్‌కు చెందిన కంబగళ్ళ రాజు (56)
3) విజయవాడ, విజయనగర్ కాలనీకి చెందిన కారంపూడి శ్రీనివాస రావు (42)
4) విజయవాడ, వెటర్నరీ కాలనీకి చెందిన ముక్కామల రాజా చంద్ అలియాస్ రాజేష్ (40)
5) గుంటూరు జిల్లా, పాత గుంటూరుకు చెందిన మంచినీళ్ళ గోపాల కృష్ణ (38)

ముంబాయి కాపురస్తులైన చలసాని నాగేశ్వరరావు గారి భార్య శ్రీలక్ష్మి గారికి పటమట పోలీస్‌స్టేషన్ పరిధి గురునానక్ కాలనీ, డాన్‌బాస్కో స్కూల్ సమీపంలో 366 గజాల ఖాళీ స్థలం ఉంది. సంబంధిత స్థలాన్ని పర్యవేక్షించేందుకు తన సమీప బంధువైన మొవ్వ శివనాగేశ్వరావును నియమించడం జరిగింది. ఇదిలా ఉండగా ఇటీవల సదరు స్థలం వేరే వ్యక్తులకు చెందిందని ఒక బ్యానర్‌ను ఏర్పాటు చేయగా, సదరు విషయంపై పటమట పోలీస్‌స్టేషన్‌లో మొవ్వ శివనాగేశ్వరరావు ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ కేసును క్షుణ్ణంగా అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేయడంతో వివరాలు వెలుగులోకి వచ్చాయి. విజయవాడ మధురానగర్‌కు చెందిన స్టాన్లీ మరియు అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన రాజు అనే వ్యక్తులు సంబంధిత స్థలానికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి దాని ద్వారా రాజుకు వదిన అయిన కొండపల్లికి చెందిన కటుకూరి సౌభాగ్యం అనే మహిళ పేరుపై 1980లో సేల్ అగ్రిమెంట్లు అయినట్లు ఒక నకిలీ దస్తావేజును సృష్టించి దానిని సౌభాగ్యం కుమార్తె అయిన సంధ్యారాణి పేరుపై గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కారంపూడి శ్రీనివాస్ అను మధ్యవర్తిద్వారా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిని మేనేజ్ చేసి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ చేయడం జరిగింది. సదరు జిపిఏ పై గుంటూరుకు చెందిన కొల్లు అంజమ్మకు సేల్ అగ్రిమెంట్ చేసిఉన్నారు. ఈ కేసు దర్యాప్తులో మొత్తం కుట్రంతా బయట పడింది. ముక్కాముల రాజాచంద్, స్టాన్లీ గోపాల్ మరియు రాజు కుమ్మక్కై ఈ స్థలాన్ని కబ్జాచేయడానికి కుట్రపన్నాడు. ఈ కుట్రలో భాగంగా రాజేష్ తన స్నేహితుడైన విన్నకోట సురేష్ S/o నాగభూషణం, బాపట్ల గుంటూరు జిల్లా అను అతని ద్వారా 13.04.2018న పత్రికా ప్రకటన జారీ చేసినాడు. అదే సమయంలో రాజేష్ ఆస్థలంలో ప్రవేశించి ఒక షెడ్డు నిర్మించడానికి పోల్స్ పాతడం జరిగింది. తరువాత 24.04.2018వ తేదిన గోపాల్ అత్త గారైన కొల్లు అంజమ్మ పేరున సేల్ అగ్రిమెంట్ అయినది. ఈ చర్యల ద్వారా సదరు ఆస్థిపై తన హక్కు సంపాదించడానికి సదరు వ్యక్తులు ప్రయత్నించినారు. ఈ విధంగా వచ్చిన హక్కు మరియు నకిలీ దస్తావేజులను ఉపయోగించి ఆ స్థలాన్ని వేరే వ్యక్తులకు అమ్మి సొమ్ము చేసుకునే ప్రయత్నంలో ఉండగా ఈ విషయం అంతా బయటకు వచ్చింది.

ఈ నేపథ్యంలో కుట్ర చేసి, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తద్వారా కోట్ల విలువైన ఖాళీ స్థలాన్ని కాజేయడానికి ప్రయత్నించిన కూకటి జోసఫ్ స్టాన్లీ, కంబగళ్ళ రాజు, కారంపూడి శ్రీనివాస రావు, ముక్కామల రాజా చంద్ అలియాస్ రాజేష్ మరియు గోపాల కృష్ణలను అరెస్ట్ చేయడం జరిగింది.

విజయవాడ నగరంలో నకిలీ డాక్యుమెంట్లతో భూములను సొంతం చేసుకోవాలనుకునే వ్యక్తులపై విజయవాడ పోలీస్ శాఖ తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవరైనా వ్యక్తులు ఈ తరహా నేరాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించిన పక్షంలో అటువంటి వారిపై తగు విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

--xx--